# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.23.12.2017.**

## <u>బాలల సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పోలీస్ కమీషనర్</u>

డిసెంబర్ 25 క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పాల్గొని, నవజీవన్ బాలభవన్ చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ది.23.12.17న గుంటూరు జిల్లా వెంకటపాలెం చిగురు బాలల గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అథిగా హాజరైన పోలీస్ కమీషనర్ గారు నవజీవన్ బాలభవన్ చిన్నారులతో కలసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, చిన్నారి బాలలను పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భగవంతుడు అందించిన ప్రేమ, అనురాగాలు మరియు ఆప్యాయతలను ఎదుటి వారితో పంచుకోవాలని తెలియజేశారు. సమాజంలో ఉన్నత విలువలు, ఉత్తమ ప్రమాణాలతో చదువుకుని వృద్ధిలోకి వచ్చి ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవాలని చిన్నారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకను పోలీస్ కమీషనర్ గారు కట్ చేసి, స్వయంగా చిన్నారులకు అందించారు.

కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు శ్రీ ఎం.సి. దాస్, శ్రీమతి లక్ష్మి గార్లు మరియు నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఫాదర్ బాలసౌరి, డైరక్టర్లు శ్రీ జోషఫ్, శ్రీ ప్రదీప్‌రెడ్డి, శ్రీ ఇగ్నేషియస్, శ్రీ పికె థామస్ మరియు ఛైల్డ్‌లైన్ కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ శ్రీ అరవ రమేష్ తదితరులు పాల్గొనారు.

-- xx --